శతకాలు

# భర్తృహరి సుభాషితము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org　Mobile App: Free Gurukul　email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul　Help Line / WhatsApp: 904 202 0123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ॐ

# భర్తృహరి సుభాషితం
# నీతిశతకం

అనువాదం
సాహిత్యశిరోమణి;
శ్రీ సముద్రాల లక్ష్మణయ్య, ఎం. ఏ.,

ప్రకాశకులు :
ధర్మప్రచార పరిషత్
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.
1987

# ముందుమాట

నీతిబోధకమైన గ్రంథాలలో భర్తృహరి నీతిశతకం సాటిలేని మేటిరచనగా ప్రసిద్ధికెక్కింది. అనేకభాషలలో ఇది అనువదించ బడింది. నైతికమైన విలువల పరిరక్షణ జరిగినప్పుడే జాతి పురోగమిస్తుంది. ఇందుకు భర్తృహరివంటి మహామహులు రచించిన గ్రంథాలు ఎంతో ఉపకరిస్తాయి.


తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మప్రచార పరిషత్తు ద్వారా అనేక ధార్మిక కార్యక్రమాలను అమలు జరుపుతున్నది. నైతిక ధార్మిక సాహిత్యాన్ని ప్రచురించి తక్కువ ధరలకు ప్రజానీకానికి అందజేయడం అందులో ఒక ముఖ్యభాగం.

శ్రీ నముద్రాల లక్ష్మణయ్య అనువాదంతో 1981 లో ఈ నీతిశతకం ప్రథమ ముద్రణ వెలువడింది. 1983లో ద్వితీయముద్రణ జరిగింది. ఈ స్వల్పవ్యవధిలోనే అన్ని ప్రతులు వెళ్లిపోయాయి. అందుకే ఈ మూడవ ముద్రణ అవసరమయింది.

దేవస్థానంవారి ధార్మిక నైతిక గ్రంథ ప్రచురణ కార్యక్రమం ప్రజల ఆదరణకు పాత్రం కావడం ముదావహం. ఇలాంటి గ్రంథాలను అనువాదంతో ఇంకా ఎక్కువగా ప్రచురించాలని దేవస్థానం ఆశయం.

తిరుపతి,
ఆగస్టు, 3, 1987

సి హెచ్. వెంకటపతిరాజు,
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు.



శ్రీ వేంకటేశ్వరస్వామివారు

# నివేదనం

'సుకవితా యద్యస్తి రాజ్యేన కిమ్ ?'...మంచి కవిత్వముంటే రాజ్యమెందుకు ? ఇది భర్తృహరి మాట. ఆయన దృష్టిలో ధరణీ సామ్రాజ్యం కంటే కవితా సామ్రాజ్యమే గొప్పది. కవితా కళను అంతగా ఆరాధించినవాడు కాబట్టే ఆయన 'సుభాషిత త్రిశతి' వాఙ్మయ ప్రపంచంలో అజరామరమైన కీర్తి గడించింది.

భర్తృహరి ఎప్పటివాడో, ఏ ప్రాంతీయుడో, ఆయన జీవిత విశేషాలు ఎలాంటివో ఇదమిత్థమని తేల్చి చెప్పడం సాధ్యంకాదు. పెక్కుమంది పరిశోధకులు ఈయన ఏడవశతాబ్దివాడని విశ్వసిస్తున్నారు.

ఇతడు రాజవంశస్థుడనీ, విక్రమాదిత్యుని జ్యేష్ఠ సోదరుడనీ ఒక ప్రచార ముంది. అదే నిజమైతే ఇతని కాలం క్రీస్తు పూర్వం ప్రథమ శతాబ్దికి చెందు తుంది

మహావైయాకరణిగా ప్రసిద్ధుడైన భర్తృహరి, ఈ త్రిశతికర్త ఒక్కరే అన్న అభిప్రాయంకూడా వుంది. చైనా యాత్రికుడైన ఇత్సింగు మాటల్నిబట్టి భర్తృహరి బౌద్ధమతస్థుడనీ, గృహస్థ సన్న్యాసాశ్రమాల మధ్య ఏడుసార్లు ఇటూ అటూ పరివర్తన చెందినవాడనీ తెలుస్తున్నది. అంతేకాక ఇతడు మహాయోగీశ్వరుడనే ప్రతీతికూడా వుంది. ఇలాంటి వెన్నో కథలు భర్తృహరి విషయంలో ప్రచారం పొందాయి. మహాకవుల విషయంలో ఇది సహజమే. కాళిదాసు, శ్రీనాథుడు, పోతన మొదలైన కవులను గూర్చి ఇలాంటి కథలు వింటూనే వుంటాము.

నీతిశతకం, శృంగారశతకం, వైరాగ్యశతకం అనే మూడు శతకాలు 'సుభాషితత్రిశతి'గా ప్రసిద్ధి పొందాయి. ఇందలి శ్లోకాలు కొన్ని ఇతర ప్రాచీన కావ్యా(ల్లో)కూడా ఎడనెడా కానవస్తాయి. అంచేత భర్తృహరి ఈ త్రిశతికి సంధాత మాత్రమే కాని కర్త కాడని కొందరంటారు. కాని భర్తృహరే గ్రంథానికి కర్త అనేది బహుజన సమ్మతమైన వాదం.

సుభాషితత్రిశతి కవితాగుణంవల్లా, విషయపరిపుష్టివల్లా మహోదాత్తమైన రచనగా వన్నెకెక్కింది. భర్తృహరి లోకానుభవం అపారం. ఆయన ఏది చెప్పినా పాఠకుల హృదయాలలో సూటిగా నాటుకొంటుంది. సంస్కృత పరిజ్ఞానం కలవాళ్ళకు ఈ త్రిశతి చదువుతున్నప్పుడు కలిగే ఆనందం అనుభవైకవేద్యం. మేక్డొనెల్, మోనియర్ విలియంస్ మొదలైన పాశ్చాత్యపండితు లెందరో ఈ శతకాలను వేనోళ్ళ కొనియాడారు.

ఏ సద్గుణాలను అవలంబిస్తే సమాజం సకల విధాలా సుఖశాంతులతో వర్ధిల్లుతుందో అలాంటి సద్గుణాలను రుచిరమైన పద్ధతిలో నీతిశతకం బోధిస్తుంది.
యువతీ యువకుల ప్రేమ భావాలను అమరకుని కృతిలాగా శృంగారశతకం లోకోత్తరంగా చిత్రిస్తుంది.

సాంసారిక జీవితంలో ఎదురయ్యే విషమ పరిస్థితులు, మానవజీవిత పరమార్థం మున్నగు అంశాలు వైరాగ్యశతకంలో ఎంతో హృద్యంగా వివరింపబడ్డాయి. తృష్ణ, లోభం—ఇత్యాది దుర్గుణాలను కవి యిందులో తీవ్రంగా నిరసించాడు. వైరాగ్యశతకం చదువుతున్నప్పుడు ఈయన మహాయోగి అనే దృఢాభిప్రాయం పాఠకునిలో నెలకొంటుంది.

నిత్య వ్యవహారంలో ఉపకరించే సూక్తులు లోకజ్ఞులైన మహాకవుల నోటినుండే వెలువడుతాయి. వాల్మీకి కాళిదాసాదుల వచనాల నెన్నింటినో దైనందిన జీవితంలో మనం వాడుతూనే వుంటాము. "జీవన్ భద్రాణి పశ్యతి", "శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్" ఇత్యాదు లిందుకు నిదర్శనాలు.

భర్తృహరి సూక్తులుగూడా ఇలాంటివే. అవి సంక్షిప్తాలు, సూత్రప్రాయాలు కావడంవల్ల బహుజనాదరణకు పాత్ర మయ్యాయి.

"విభూషణం మౌన మపండితానామ్"
"విద్యావిహీనః పశుః"
"సర్వే గుణాః కాంచన మాశ్రయంతి"
"న ఖలు వయ స్తేజసాం హేతుః"
"ప్రారబ్ధముత్తమగుణా న పరిత్యజన్తి"
"రక్షన్తి పుణ్యాని పురాకృతాని"

— ఇవెక్కడివో కావు; భర్తృహరి నీతిశతకం లోనివే.

సంఘ పురోగతికి నీతి చాలా ముఖ్యం. నయమార్గంలో నడచినప్పుడే జాతికి ఖ్యాతి. అందుకే మన పెద్దలు రామాయణ భారత భాగవతాది గ్రంథాలలో ప్రసక్తానుప్రసక్తంగా నీతులు బోధించారు. ప్రత్యేకంగా కామందకీయాది నీతి శాస్త్రాలు గూడా వున్నాయి.

భర్తృహరి మానవ జీవితాన్ని మథించిన మహాకవి. జీవితపరమార్థ మేదో సంఘానికి చాటాలనే సత్సంకల్పంతో ఈ ప్రబంధ రచనకు పూనుకొని ఆయన కృతకృత్యు డయ్యాడు. జీవితాన్ని పండించే మహాగుణా లెన్నో ఈ రచనలో బహు ముఖాలుగా ప్రబోధింపబడ్డాయి.

విద్యాపరిశ్రమ, ఆత్మగౌరవం, కార్యసాధనలో అచంచల దీక్ష, సౌశీల్యం, పరోపకారపరీణత, ధైర్యస్థైర్యాలు—ఇలాంటి ఆత్మగుణాలు అలవర్చుకోవాలని తన నీతిశతకంలో ఆయన నొక్కి వక్కాణించాడు.

సుభాషిత త్రిశతికి ఎన్నో సంస్కృత వ్యాఖ్య లున్నాయి. అందులో ఆంధ్ర దేశీయుడైన రామచంద్ర బుధేంద్రుని వ్యాఖ్య సుప్రసిద్ధం. తెలుగులో దీనికి ఎలకూచి బాలసరస్వతి, ఏనుగు లక్ష్మణకవి, పుష్పగిరి తిమ్మన పద్యానువాదాలుచేశారు. లక్ష్మణకవి పద్యాలు మంచి ప్రచారం పొందాయి.

తిరుమల తిరుపతి దేవస్థానం వారు నీతి వైరాగ్య శతకాలను లక్ష్మణకవి పద్యానువాదంతో సహా ఇంతకు ముందే ప్రచురించారు.

సామాన్య జనాన్ని దృష్టిలో వుంచుకొని సరళ వ్యావహారిక శైలిలో నేను నీతిశతకం అనువదించాను. దేవస్థానంవారు చిన్మయమిషన్‌తో కలిసి 1981 నవంబరు 25 నుండి మూడునెలలపాటు తిరుపతిలో గీతానుష్ఠాన సదస్సును ఏర్పాటు చేశారు. ఇక్కడ శిక్షణపొందే పట్టభద్రులకు భర్తృహరి నీతిశతకాన్ని పఠనీయంగా నిర్ణయించారు.

ఈ సందర్భంగా నా అనువాదంతో కూడా ఈ గ్రంథం ప్రచురించడానికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి పూజ్యులు శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్. ఐ.ఏ.యస్. గారు అనుమతించారు. వారికి నా ధన్యవాదాలు.

గీతామహోత్సవ సదస్సును నిర్వహిస్తున్న శ్రీ స్వామిని శారదాప్రియానందవారికి నా నమోవాకాలు.

ప్రూఫులు చదవడంలో సహకరించిన మాన్యులు శ్రీ ముదివర్తి కొండమాచార్యులవారికీ, దీనిని ముచ్చటగా ముద్రించి యిచ్చిన టి. టి. డి. ప్రెస్ మేనేజర్ శ్రీ ఎం. విజయకుమార్ రెడ్డిగారికీ, వారి సిబ్బందికీ నా కృతజ్ఞతలు.

తిరుపతి.
10—11—81.

—సముద్రాల లక్ష్మణయ్య.

# భర్తృహరి సుభాషితం
# నీతిశతకం

దిక్కాలాద్యనవచ్ఛిన్నానన్తచిన్మాత్ర మూర్తయే ।
స్వానుభూత్యేకమానాయ నమః శ్శాన్తాయ తేజసే ॥

దిక్కూ, కాలమూ, మొదలైన వాటి పరిమితికి లోబడక, అనంతమై, కేవల జ్ఞాన స్వరూపమై, స్వానుభవంతోనే తెలుసుకోదగిన, ప్రసన్న జ్యోతి స్స్వరూపమైవున్న పరబ్రహ్మకు నమస్కారం.

## మూర్ఖ పద్ధతి

బోద్ధారో మత్సరగ్రస్తాః ప్రభవః స్మయదూషితాః ।
అబోధోపహతాశ్చాన్యే జీర్ణమఙ్గే సుభాషితమ్ ॥ 1

తెలిసినవాళ్ళు అసూయాగ్రస్తులు. ప్రభువులు గర్వంతో చెడిపోయారు. తక్కిన సామాన్యజనులు చెప్పినా తెలుసుకొనే స్థితిలో లేరు. అందువల్ల నేను చెప్పదలచుకొన్న మంచి మాటలు నాలోనే జీర్ణమైపోయాయి.

అజ్ఞః సుఖమారాధ్యః సుఖతర మారాధ్యతే విశేషజ్ఞః ।
జ్ఞానలవదుర్విదగ్ధం బ్రహ్మాఽపి నరం న రంజయతి ॥ 2

ఏమీ తెలియని వాడికి సులభంగా తెలియజెప్పవచ్చు. బాగా తెలిసినవాడికి తెలియజెప్పడం మరీ సులభం. తెలిసీ తెలియక 'అంతా నాకే తెలుసు' నని గర్వంతో విర్రవీగేవాణ్ణి బ్రహ్మదేవుడు గూడా తెలియజెప్పి మెప్పించలేడు.

ప్రసహ్య మణి ముద్ధరే న్మకరవక్త్ర దంష్ట్రాన్తరాత్
సముద్రమపి సన్తరే త్ప్రచలదూర్మిమాలాకులమ్ ।
భుజఙ్గమపి కోపితం శిరసి పుష్పవ ద్ధారయేత్
న తు ప్రతినివిష్టమూర్ఖజనచిత్త మారాధయేత్ ॥ 3

మొసలి కోరల నడుమ వుండే మణినైనా బలాత్కారంగా పెకలించి వెలికి దీయవచ్చు. చలిస్తూవుండే అలలతో వ్యాకులమై భయంకరంగా వున్న సముద్రాన్నైనా దాటవచ్చు. కోపంతో బుసకొట్టే పామునైనా పూలదండలాగా తలకు జుట్టుకోవచ్చు. కాని మొండిపట్టు పట్టిన మూర్ఖుడి మనస్సును సమాధాన పరచడం మాత్రం సాధ్యం కాదు.

లభేత సికతాసు తైలమపి యత్నతః పీడయన్
పిబేచ్చ మృగతృష్ణికాసు సలిలం పిపాసార్దితః ।
కదాచి దపి పర్యటన్ శశవిషాణ మాసాదయేత్
న తు ప్రతినివిష్టమూర్ఖజనచిత్త మారాధయేత్ ॥ 4

పట్టుదలతో ప్రయత్నించి ఇసుకనుండైనా తైలం తీయవచ్చు. దప్పి గొన్నవాడు ఎండమావులలోనైనా నీళ్ళు త్రాగవచ్చు. తిరిగి తిరిగి కుందేటి కొమ్మునైనా సాధించవచ్చు. కాని మొండిపట్టు పట్టిన మూర్ఖుడి మనస్సును సమాధాన పరచడం మాత్రం సాధ్యం కాదు.

వ్యాళం బాలమృణాళతన్తుభి రసౌ రోద్ధుం సముజ్జృంభతే
ఛేత్తుం వజ్రమణిం శిరీషకుసుమప్రాన్తేన సన్నహ్యతి ।
మాధుర్యం మధుబిందునా రచయితుం క్షారాంబుధే రీహతే
మూర్ఖా న్యః ప్రతినేతు మిచ్ఛతి బలా త్సూక్తైః సుధాస్యందిభిః ॥ 5

మదపుటేనుగును తామరతూటి దారంతో కట్టబూనేవాడూ, దిరిసెనపువ్వు కొనతో వజ్రాన్ని కోయటానికి సిద్ధపడే వాడూ, ఉప్పు సముద్రంలోని నీటిని ఒక్క తేనె బొట్టుతో తియ్యగా చేయా లనుకొనేవాడూ, అమృతం ఒలికే మంచి మాటలతో బలాత్కారంగా మూర్ఖులను మంచిత్రోవకు మరలించగోరేవాడూ — వీళ్ళందరూ ఒకే రకం వాళ్ళు.

స్వాయత్త మేకాన్తహితం విధాత్రా
వినిర్మితం ఛాదన మజ్ఞతాయాః ।
విశేషతః సర్వవిదాం సమాజే
విభూషణం మౌన మపండితానామ్ ॥ 6

మూర్ఖులు తమ మూర్ఖత్వాన్ని కప్పిపుచ్చుకోవటానికే బ్రహ్మదేవుడు వాళ్ళ స్వాధీనంలో వుండి ఉపయోగపడేటట్లు మౌనాన్ని సృష్టించాడు. ముఖ్యంగా సర్వజ్ఞులైన పండితుల సభలో మూఢులకు మౌనమే అలంకారం.

యదా కించిద్జ్ఞోఽహం గజ ఇవ మదాన్ధః సమభవం
తదా సర్వజ్ఞోఽస్మీత్యభవ దవలిప్తం మమ మనః ।
యదా కించిత్కించి ద్బుధజనసకాశా దవగతం
తదా మూర్ఖోఽస్మీతి జ్వర ఇవ మదో మే వ్యపగతః ॥ 7

నాకు ఏ కొంచెమో తెలిసి వుండిన కాలంలో మదించిన ఏనుగులాగా నేనే 'సర్వజ్ఞుణ్ణి' అని గర్వించేవాణ్ణి. తర్వాత పెద్దల నుండి కొంచెం కొంచెంగా విషయం తెలుసుకొన్నాను. ఇప్పుడు 'నే నేమీ తెలియని మూర్ఖుణ్ణి' అని తెలుసుకోగలిగాను. నన్ను జ్వరంలాగా పట్టిపీడిస్తూ వుండిన గర్వమంతా తొలగిపోయింది.

క్రిమికులచితం లాలాక్లిన్నం విగంధి జుగుప్సితం
నిరుపమరసప్రీత్యా ఖాద న్నరాస్థి నిరామిషమ్ ।
సురపతి మపి శ్వా పార్శ్వస్థం విలోక్య న శంకతే
న హి గణయతి క్షుద్రో జంతుః పరిగ్రహఫల్గుతామ్ ॥ 8

పురుగులు పట్టి, జొల్లుతో తడిసి, కంపుకొడుతూ, రోతపుట్టించే మాంసం లేని గాడిద యెముకను కుక్క చాలా రుచిగల వస్తువన్న ప్రీతితో కొరుకుతూ ప్రక్కన దేవేంద్రుడు వచ్చి నిలబడినా అతణ్ణి చూచి సిగ్గుపడదు. నీచ ప్రాణి తాను చేపట్టిన వస్తువుయొక్క తుచ్ఛ స్వభావాన్ని లెక్కపెట్టదు గదా!

శిర శ్శార్వం స్వర్గా త్పశుపతిశిర స్తః క్షితిధరం
మహీధ్రా దుత్తుంగా దవని మవనేశ్చాపి జలధిమ్ ।
అధో గంగా సేయం పద ముపగతా స్తోక మథవా
వివేకభ్రష్టానాం భవతి వినిపాతః శతముఖః ॥ 9

గంగానది స్వర్గంనుండి మొదట శివుని తలపైకి దిగింది. తర్వాత అక్కడనుండి హిమాలయం మీదికి, హిమాద్రినుండి భూమి మీదికి, భూమి నుండి సముద్రంలోకి, అక్కడనుండి పాతాళానికి క్రమ క్రమంగా జారిపడి పోయింది. తెలివిమాలి ఉన్నతస్థితినుండి తొలగిన వాళ్ళకు ఇలాగే పలు రకాల పాట్లు తప్పవు.

శక్యో వారయితుం జలేన హుతభు క్ఛత్రేణ సూర్యాతపో
నాగేంద్రో నిశితాంకుశేన సమదో దండేన గో గర్దభః ।
వ్యాధిర్భేషజ సంగ్రహైశ్చ వివిధై ర్మంత్రప్రయోగై ర్విషం
సర్వస్యౌషధ మస్తి శాస్త్రవిహితం మూర్ఖస్య నాస్త్యౌషధమ్ ॥ 10

నీటితో నిప్పునూ, గొడుగుతో ఎండనూ, అంకుశంతో మదపుటేనుగునూ, కఱ్ఱతో ఎద్దూ, గాడిదలాంటి జంతువులనూ, మందులతో రోగాన్నీ, రకరకాల మంత్రప్రయోగాలతో విషాన్నీ నివారించవచ్చు. ఇలాంటి వాటి కన్నిటికీ తగిన మందులను (నివారణోపాయాలను) శాస్త్రం పేర్కొన్నది. మూర్ఖుడి మూర్ఖత్వాన్ని తొలగించే మందును మాత్రం ఏ శాస్త్రమూ చెప్పలేదు.

జాతి ర్యాతు రసాతలం గుణగణ స్తత్రాప్యధో గచ్ఛతాత్
శీలం శైలతటా త్పతత్వభిజన స్సందహ్యతాం వహ్నినా।
శౌర్యే వైరిణి వజ్రమాశు నిపత త్వర్థోఽస్తు నః కేవలం
యేనైకేన వినా గుణా స్తృణలవ ప్రాయా స్సమస్తా ఇమే॥ 31

జాతి పాతాళానికి పోనీః సద్గుణాలు అంతకంటే మరీ క్రిందకు పోనీః శీలం కొండపైనుండి క్రిందికి పడనీః వంశం అగ్గిలో పడి బుగ్గి కానీః విరోధి అయిన శౌర్యంపై ఇప్పుడే పిడుగు పడనీః ఏది ఏమైపోయినా మాకు నష్టంలేదు. మాకు కావలసింది ధన మొక్కటే. అది లేకుంటే పైజెప్పిన గుణాలన్నీ గడ్డిపోచకైనా కొఱగావు.

యస్యాస్తి విత్తం స నరః కులీనః
స పండితః స శ్రుతవా న్గుణజ్ఞః।
స ఏవ వక్తా స చ దర్శనీయః
సర్వే గుణాః కాంచన మాశ్రయన్తి॥ 32

డబ్బున్నవాడే కులవంతుడుగా, పండితుడుగా, శాస్త్రజ్ఞుడుగా, గుణజ్ఞుడుగా, మంచి ఉపన్యాసకుడుగా, అందగాడుగా కూడా చలామణి అవుతున్నాడు. అన్నిగుణాలు డబ్బుమీదనే ఆధారపడి వున్నాయి. (ధనవంతుడు గుణహీనుడైనా వాణ్ణి సద్గుణవంతుడనే లోకం భావిస్తుందని భావం).

దౌర్మన్త్ర్యా న్నృపతి ర్వినశ్యతి యతి స్సంగా త్సుతో లాలనాత్
విప్రోఽనధ్యయనా త్కులం కుతనయా చ్ఛీలం ఖలోపాసనాత్।
హ్రీర్మద్యా దనవేక్షణాదపి కృషిః స్నేహః ప్రవాసాశ్రయాత్
మైత్రీ చాప్రణయా త్సమృద్ధి రనయా త్త్యాగా త్ప్రమాదా ద్ధనమ్॥

దుష్టమంత్రివల్ల రాజూ, సంగంవల్ల సన్యాసీ, ఎక్కువగా బుజ్జగించడంవల్ల కుమారుడూ, వేదాధ్యయనం లేకపోవడంవల్ల విప్రుడూ చెడిపోతారు

తత్త్వజ్ఞులైన పండితుల నెవరూ అవమానించకండి। గడ్డిపోచవంటి శ్రీ సంపద వాళ్ళను కట్టివేయలేదు. క్రొత్తగా మదజలం కారడంవల్ల నలుపెక్కిన చెక్కిళ్ళు గల మదగజాలను తామరతూడిదారం బంధింపలేదు గదా।

అంభోజినీవనవిహారవిలాస మేవ
హంసస్య హన్తి నితరాం కుపితో విధాతా।
న త్వస్య దుగ్ధజలభేదవిధౌ ప్రసిద్ధాం
వైదగ్ధ్యకీర్తి మపహర్తు మసౌ సమర్థః॥ 14

బ్రహ్మకు తన వాహనమైన హంస మీద కోపం వస్తే పద్మసరస్సులో దాన్ని విహరించనీకుండా చేయగలడు. అంతేగాని పాలనూ, నీళ్ళనూ వేరు పరచటంలో ఆ హంస కున్న నేర్పును తీసివేయలేడు గదా।

కేయూరాణి న భూషయన్తి పురుషం హారా న చన్ద్రోజ్జ్వలా
న స్నానం న విలేపనం న కుసుమం నాలంకృతా మూర్ధజాః।
వాణ్యేకా సమలంకరోతి పురుషం యా సంస్కృతా ధార్యతే
క్షీయన్తేఽఖిలభూషణాని సతతం వాగ్భూషణం భూషణమ్॥ 15

భుజకీర్తులు, చంద్రహారాలూ, స్నానమూ, మైపూతలూ, పూలూ, అందంగా అలంకరించుకొన్న శిరోజాలూ — ఇలాంటి వేవీ మానవుడికి శోభ కలిగించలేవు. శాస్త్ర సంస్కారం కల వాక్కు ఒక్కటే అతడికి శోభ చేకూరుస్తుంది. పైన చెప్పిన సువర్ణాభరణాదు లన్నీ నశించిపోయేవే. వాక్కు అనే భూషణ మొక్కటే శాశ్వతంగా నిలిచే భూషణం.

విద్యా నామ నరస్య రూప మధికం ప్రచ్ఛన్నగుప్తం ధనం
విద్యా భోగకరీ యశస్సుఖకరీ విద్యా గురూణాం గురుః।
విద్యా బంధుజనో విదేశగమనే విద్యా పరా దేవతా
విద్యా రాజసు పూజ్యతే న హి ధనం విద్యావిహీనః పశుః॥ 16

మానవుడికి చదువే రూపం. చదువే రహస్యంగా దాచిన ధనం. భోగాన్నీ, కీర్తినీ, సుఖాన్నీ కల్గించేది కూడా చదువే. గురువులకు గూడా జ్ఞానబోధచేసే గురువూ, చుట్టంలాగా విదేశంలో సాయపడేదీ చదువే. నరుల పాలిటి పరదేవత గూడా చదువే. రాజులు పూజించేదిగూడా చదువునే; కాని ధనాన్ని కాదు. అలాంటి చదువులేని మానవుడు పశువుతో సమానుడు.

క్షాన్తిశ్చే త్కవచేన కిం కి మరిభిః క్రోధోఽస్తి చే ద్దేహినాం
జ్ఞాతిశ్చే దనలేన కిం యది సుహృ ద్దివ్యౌషధైః కిం ఫలమ్ ।
కిం సర్పై ర్యది దుర్జనాః కిము ధనై ర్విద్యాఽనవద్యా యది
వ్రీడా చేత్కిము భూషణైః సుకవితా యద్యస్తి రాజ్యేన కిమ్ ॥ 17

ఓర్పు వుంటే కవచంతో పనిలేదు. కోపముంటే శత్రువు లక్కరలేదు. దాయాదివుంటే మరి నిప్పెందుకు? మిత్రుడుంటే ఔషధాలతో అవసర మేమున్నది? దుర్జనులుంటే ఇక సర్పా లక్కరలేదు. అలాగే నిర్దుష్టమైన విద్య స్వాధీనమైతే ధన మెందుకు? సిగ్గుంటే పైగా నగలెందుకు? మంచి కవిత్వముంటే రాజ్య మెందుకు। (ఓర్పు మొదలైనవి కవచాదులతో సమాన మైనవని తాత్పర్యం).

దాక్షిణ్యం స్వజనే దయా పరిజనే శాఠ్యం సదా దుర్జనే
ప్రీతి స్సాధుజనే నయో నృపజనే విద్వజ్జనే చార్జవమ్ ।
శౌర్యం శత్రుజనే క్షమా గురుజనే కాంతాజనే ధృష్టతా
యే చైవం పురుషాః కలాసు కుశలా స్తేష్వేవ లోకస్థితిః ॥ 18

బంధువులపట్ల దాక్షిణ్యమూ, సేవకుల మీద దయా, దుర్జనుల విషయంలో కాఠిన్యమూ, సజ్జనులయందు ప్రీతీ, రాజులయందు నీతీ, విద్వాంసుల పట్ల ఋజుప్రవర్తనా, శత్రువులయందు శౌర్యమూ, పెద్దలపట్ల ఓర్పూ, స్త్రీల విషయంలో దిట్టతనమూ.—ఇలా అయా కళలలో ప్రవీణులైన వాళ్ళే లోకమర్యాద నిల్పగల్గుతారు.

జాడ్యం ధియో హరతి సించతి వాచి సత్యం
మానోన్నతిం దిశతి పాప మపాకరోతి ।
చేతః ప్రసాదయతి దిక్షు తనోతి కీర్తిం
సత్సంగతిః కథయ కిం న కరోతి పుంసామ్ ॥ 18

సజ్జన సాంగత్యం బుద్ధి జాడ్యాన్ని పోగొడుతుంది. సత్యం పలికిస్తుంది. గౌరవం కల్గిస్తుంది. పాపాన్ని పరిహరిస్తుంది. మనస్సును నిర్మలంగా వుంచుతుంది. కీర్తిని నలుదిక్కులా విస్తరింప జేస్తుంది. ఇంతెందుకు? అది మానవులకు సకలవిధాలా మేలు చేకూరుస్తుంది.

జయన్తి తే సుకృతినో
రససిద్ధాః కవీశ్వరాః ।
నాస్తి తేషాం యశఃకాయే
జరామరణజం భయమ్ ॥ 20

రససిద్ధిని సాధించిన కవీశ్వరులు ధన్యులు, వాళ్ళు సిద్ధౌషధాలను సేవించిన యోగుల్లాగా సర్వోత్కృష్టులై ప్రకాశిస్తున్నారు. వాళ్ళ కీర్తిశరీరాల కెన్నటికీ జరామరణాలు సోకుతాయనే భయం లేదు.

# మానశౌర్య పద్ధతి

క్షుత్క్షామో௨పి జరాకృశో௨పి శిథిలప్రాయో௨పి కష్టాం దశా
మాపన్నో௨పి విపన్నదీధితిరపి ప్రాణేషు నశ్యత్స్వపి ।
మత్తేభేన్ద్రవిభిన్న కుంభపిశిత గ్రాసైక బద్ధస్పృహః
కిం జీర్ణం తృణమత్తి మానమహతా మగ్రేసరః కేసరీ ॥ 21

మానం కలిగిన ప్రాణులలో మొట్టమొదటిదైన సింహం ఆకలితో దప్పినా, ముదిమితో కృశించినా, కీళ్ళు సడలిపోయినా, కష్టస్థితిని పొందినా, శరీరకాంతి తరిగినా, కడకు ప్రాణాలు పోతున్నా సరే, మదించిన ఏనుగుల కుంభస్థలాలను చీల్చి అందలి మాంసం తినాలని ఉవ్విళ్ళూరుతుందే కాని ఎండుగడ్డి తింటుందా ?

స్వల్పస్నాయువసావసేకమలినం నిర్మాంస మప్యస్థి గోః
శ్వా లబ్ధ్వా పరితోష మేతి న చ తత్తస్య క్షుధాశాన్తయే ।
సింహో జంబుక మంక మాగతమపి త్యక్త్వా నిహన్తి ద్విపం
సర్వః కృచ్ఛ్రగతో௨పి వాంఛతి జనః సత్త్వానురూపం ఫలమ్ ॥

కొద్దిపాటి నరాలు గలిగి, క్రొవ్వుతో తడిసి, మురికిబట్టి, మాంసహీనమైన గోవు ఎముక దొరికితే చాలు కుక్కకు పట్టరాని సంతోషం కల్గుతుంది. పోనీ, ఆ యెముకవల్ల దానికి ఆకలి తీరుతుందా అంటే తీరదు. సింహం తన చెంత నక్కలు తిరుగాడుతున్నా వాటి జోలికి పోక ఏనుగునే వెదకి చంపుతుంది. అందుచేత కష్టాలలోవున్నా ప్రతివారూ తమ తమ శక్తికి తగిన లాభం కోరుతారే గాని అంతకంటె హెచ్చు తక్కువలు కోరలేరు.

లాంగూలచాలన మధశ్చరణావపాతం
భూమౌ నిపత్య వదనోదరదర్శనం చ ।
శ్వా పిండదస్య కురుతే గజపుంగవస్తు
ధీరం విలోకయతి చాటుశతైశ్చ భుంక్తే ॥ 22

పిడికెడు తిండికోసం యజమాని ముందర కుక్క తోక ఆడిస్తుంది. కాళ్ళతో నేల గోకుతుంది; వెల్లకిలపడి నోరూ, కడుపూ చూపుతుంది. (ఇలా ఎన్నో నీచపు పనులు చేస్తుంది). గజరాజం మాత్రం ఠీవిగా చూస్తూ మావటివాడు ప్రియమైన మాటలు పలికితేనే ఆహారం స్వీకరిస్తుంది.

పరివర్తిని సంసారే మృతః కో వా న జాయతే ।
స జాతో యేన జాతేన యాతి వంశ స్సముద్నతిమ్ ॥ 24

పరిణామశీలమైన ఈ సంసారంలో చచ్చినవాడు ప్రతి ఒక్కడూ మళ్ళీ పుడుతూనే వున్నాడు. అలా పుట్టి చచ్చే వాళ్ళవల్ల ప్రయోజన మేమిటి? ఎవడి వల్ల వంశానికి కీర్తి ప్రతిష్ఠలు కలుగుతాయో, వాడిదే నిజంగా సార్థకమైన జన్మ.

కుసుమ స్తబకస్యేవ ద్వయీ వృత్తి ర్మనస్వినః ।
మూర్ధ్ని వా సర్వలోకస్య శీర్యతే వన ఏవ వా ॥ 25

పూలగుత్తిలాగా అందరిచేతా శిరసావహింపబడడమో, లేక అడవిలో జీర్ణించిపోవడమో — ఈ రెండే రెండు మార్గాలు తప్ప మానవంతుడికి మరొక మార్గంలేదు.

సన్త్యన్యేఽపి బృహస్పతిప్రభృతయః సంభావితాః పంచషాః
తాన్ప్రత్యేష విశేషవిక్రమరుచీ రాహు ర్న వైరాయతే ।
ద్వావేవ గ్రసతే దివాకరనిశాప్రాణేశ్వరౌ భాస్వరౌ
భ్రాతః పర్వణి పశ్య దానవపతి శ్శీర్షావశేషాకృతిః ॥ 26

చూడు సోదరా! తన శరీరంలో మిగిలి వుండేది ఒక్క శిరస్సే అయినా పరాక్రమవంతుడైన రాహువు, బృహస్పతి మొదలైన సుప్రసిద్ధ గ్రహాలు ఐదారు వున్నప్పటికీ వాటి జోలికి పోకుండా, తేజోవంతులైన సూర్య చంద్రులనే పర్వకాలంలో (అమావాస్య, పూర్ణిమలలో) మ్రింగుతున్నాడు. [క్షీరసముద్రాన్ని మథింపగా వచ్చిన అమృతాన్ని దేవతలకు పంచే సమయంలో

దొంగచాటుగా వాళ్ల పంక్తిలో కూర్చున్న రాహువుయొక్క తలను విష్ణువు చక్రంతో ఖండించాడన్న పురాణ కథను ఇక్కడ అనుసంధించుకోవాలి].

వహతి భువనశ్రేణీం శేషః ఫణాఫలకస్థితాం
కమఠపతినా మధ్యేపృష్ఠం సదా స చ ధార్యతే ।
తమపి కురుతే క్రోడాధీనం పయోధి రనాదరా
దహహ ! మహతాం నిస్సీమాన శ్చరిత్రవిభూతయః ॥ 27

ఆదిశేషుడు పదునాలుగు లోకాలనూ తన పడగలపై నిల్పి మోస్తున్నాడు. అలాంటి శేషుణ్ణి కూర్మమూర్తి తన వీపున నిడుకొని భరిస్తున్నాడు. ఆ కూర్మాన్ని సముద్రుడు ఆదివరాహం అధీనంలో అనాయాసంగా వుండేటట్లు చేస్తున్నాడు. ఔరా ! మహాత్ముల మహిమలు మేరలేనివి సుమా !

వరం ప్రాణోచ్ఛేద స్సమదమఘవన్ముక్తకులిశ
ప్రహారై రుద్గచ్ఛద్బహులదహనోద్గారగురుభిః ।
తుషారాద్రే స్సూనో రహహ ! పితరి క్లేశవివశే
న చాసౌ సంపాతః పయసి పయసాంపత్యు రుచితః ॥ 28

గర్వంతో దేవేంద్రుడు ప్రయోగింపగా నిప్పులు వెలిగ్రక్కుతూ భీకరంగా పైకి వచ్చే వజ్రాయుధపు వ్రేటులకు మైనాకుడు తన ప్రాణాలైనా వదలడమే మంచిదిగాని, తండ్రియైన హిమవంతుడు ఒకప్రక్క దెబ్బలు తిని స్పృహతప్పి, పడివుంటే తాను మాత్రం తప్పించుకు పారిపోయి సముద్రంలో దాక్కోవడం తగునా ?

[పూర్వం పర్వతాల కన్నిటికీ రెక్కలుండేవనీ, అవి మీద వ్రాలడం వల్ల జనపదాలకు ప్రమాదం కల్గుతుండగా ఇంద్రుడు వజ్రాయుధంతో వాటి రెక్కలు నరికివేశాడనీ, ఆ సమయంలో మైనాకుడుమాత్రం తప్పించుకొని పారిపోయి సాగరజలంలో దాక్కున్నాడనీ పురాణకథ.]

యదచేతనోఽపి పాదైః
స్పృష్టః ప్రజ్వలతి సవితు రినకాన్తః ।
తత్తేజస్వీ పురుషః
పరకృతనికృతిం కథం సహతే ? ॥ 29

సూర్యకాంతమణి అచేతనమైనా సూర్యుడి పాదాలు (కిరణాలు) సోకగానే మండిపడుతుంది. తేజోవంతుడైన పురుషుడు ఇతరులు తన్ను ధిక్కరిస్తే సహించి వూరకుంటాడా ?

సింహః శిశురపి నిపతతి
మదమలినకపోలభిత్తిషు గజేషు ।
ప్రకృతి రియం సత్త్వవతాం
న ఖలు వయ స్తేజసాం హేతుః ॥ 30

సింహం చిన్నపిల్లగా వున్నప్పటికీ మదజలం స్రవించి నలుపెక్కిన గోడలవంటి చెక్కిళ్లుగల ఏనుగుల మీదికే దూకుతుంది. ఇది బలవంతులకు సహజ స్వభావం. పరాక్రమానికి వయస్సు కారణం కాదు.

# అర్థపద్ధతి

జాతి ర్యాతు రసాతలం గుణగణ స్తత్రాప్యధో గచ్ఛతాత్
శీలం శైలతటా త్పతత్వభిజన స్సందహ్యతాం వహ్నినా ।
శౌర్యే వైరిణి వజ్రమాశు నిపత త్వర్థోఽస్తు నః కేవలం
యేనైకేన వినా గుణా స్తృణలవ ప్రాయా స్సమస్తా ఇమే ॥ 31

జాతి పాతాళానికి పోనీ। సద్గుణాలు అంతకంటే మరీ క్రిందకు పోనీ। శీలం కొండపైనుండి క్రిందికి పడనీ। వంశం అగ్గిలో పడి బుగ్గి కానీ। విరోధి అయిన శౌర్యంపై ఇప్పుడే పిడుగు పడనీ। ఏది ఏమైపోయినా మాకు నష్టంలేదు. మాకు కావలసింది ధన మొక్కటే. అది లేకుంటే పై చెప్పిన గుణాలన్నీ గడ్డిపోచకైనా కొఱగావు.

యస్యాస్తి విత్తం స నరః కులీనః
స పండితః స శ్రుతవా న్గుణజ్ఞః ।
స ఏవ వక్తా స చ దర్శనీయః
సర్వే గుణాః కాంచన మాశ్రయన్తి ॥ 32

డబ్బున్నవాడే కులవంతుడుగా, పండితుడుగా, శాస్త్రజ్ఞుడుగా, గుణజ్ఞుడుగా, మంచి ఉపన్యాసకుడుగా, అందగాడుగా కూడా చలామణి అవుతున్నాడు. అన్నిగుణాలు డబ్బుమీదనే ఆధారపడి వున్నాయి. (ధనవంతుడు గుణహీనుడైనా వాణ్ణి సద్గుణవంతుడనే లోకం భావిస్తుందని భావం).

దౌర్మన్త్ర్యా న్నృపతి ర్వినశ్యతి యతి స్సంగా త్సుతో లాలనాత్
విప్రోఽనధ్యయనా త్కులం కుతనయా చ్ఛీలం ఖలోపాసనాత్ ।
హ్రీర్మద్యా దనవేక్షణాదపి కృషిః స్నేహః ప్రవాసాశ్రయాత్
మైత్రీ చాప్రణయా త్సమృద్ధి రనయా త్త్యాగా త్ప్రమాదా ద్ధనమ్ ॥

దుష్టమంత్రివల్ల రాజూ, సంగంవల్ల సన్యాసీ, ఎక్కువగా బుజ్జగించడం వల్ల కుమారుడూ, వేదాధ్యయనం లేకపోవడంవల్ల విప్రుడూ చెడిపోతారు.

అలాగే కుపుత్రునివల్ల కులమూ, దుర్జనులను సేవించడంవల్ల శీలమూ, మద్యపానంవల్లసిగ్గూ, పర్యవేక్షణ లేకపోవడంవల్ల సేద్యమూ, దేశాంతరానికి వెళ్లడంవల్ల స్నేహమూ, అనురాగలోపంవల్ల చెలిమీ, అపనీతివల్ల సంపదా, అతిదానంవల్లా, పరాకువల్లా ధనమూ నశిస్తాయి.

దానం భోగో నాశ స్తిస్రో గతయో భవన్తి విత్తస్య ।
యో న దదాతి న భుంక్తే తస్య తృతీయా గతి ర్భవతి ॥ 34

ఇతరులకు దానం చేయడం, అనుభవించడం, దొంగలు మొదలైన వాళ్ళు అపహరించడం—అనే మూడు మార్గాలలో ధనం వ్యయమై పోతుంది. అటు దానమూ చేయక, ఇటు తానూ అనుభవించక వుండే లోభివాని ధనం మూడవదారిలో నశిస్తుంది.

మణి శ్శాణోల్లీఢ స్సమరవిజయీ హేతిదళితో
మదక్షీణో నాగః శరది సరి దాశ్యానపులినా ।
కళాశేష శ్చన్ద్రః సురతమృదితా బాలవనితా
తనిమ్నా శోభన్తే గళితవిభవా శ్చార్థిషు నరాః ॥ 35

సానబెట్టిన రత్నమూ, ఆయుధాల దెబ్బలుతిని యుద్ధంలో గెలుపొందిన వీరుడూ, మదజలం కారడంవల్ల చిక్కిపోయిన గజమూ, శరదృతువులో ఎండిపోయిన ఇసుక తిన్నెలుగల నదీ, ఏకకళావశిష్టుడైన చంద్రుడూ, సురత క్రీడలో దస్సిన ముగ్ధవనితా, యాచకులకు దానం చేసి చేసి ఐశ్వర్య హీనులైన మానవులూ—వీళ్ళందరూ కృశించినా ప్రకాశిస్తూనే వుంటారు.

పరిక్షీణః కశ్చి త్స్పృహయతి యవానాం ప్రసృతయే
స పశ్చాత్సంపూర్ణః కలయతి ధరిత్రీం తృణసమామ్ ।
అతశ్చానేకాన్తా గురులఘుతయాఽర్థేషు ధనినా
మవస్థా వస్తూని ప్రథయతి చ సంకోచయతి చ ॥ 36

ఒక వ్యక్తి తాను నిరుపేదగావున్న కాలంలో చేరెడు బియ్యం ఎవడి స్తాడా అని ఆశతో ఎదురుచూస్తూ వుంటాడు. అతడే తర్వాత ధనవంతుడైతే భూవలయాన్నంతా తృణసమానంగా భావిస్తాడు. అంచేత మనిషికి తానుండే పరిస్థితిని బట్టి ఆయా వస్తువులు గొప్పగానో, కొంచెంగానో తోస్తూ వుంటాయి.

రాజన్ దుధుక్షసి యది క్షితిధేను మేతాం
తేనాద్య వత్సమివ లోక మముం పుషాణ।
తస్మింశ్చ సమ్యగనిశం పరిపుష్యమాణే
నానాఫలం ఫలతి కల్పలతేవ భూమిః॥ 37

రాజా! భూమి అనే గోవునుండి నీవు ధనాన్ని పితుకదలచే పక్షంలో దూడను పోషించినట్లు ప్రజలను పోషించు. వాళ్ళను సదా చక్కగా పోషిస్తే భూమి కల్పలతలాగా నీవు కోరిన ఫలాలన్నిటినీ ప్రసాదిస్తుంది.

సత్యాఽనృతా చ పరుషా ప్రియభాషిణీ చ
హింస్రా దయాళురపి చార్థపరా వదాన్యా।
నిత్యవ్యయా ప్రచురనిత్యధనాగమా చ
వారాంగనేవ నృపనీతి రనేకరీతిః॥ 38

రాజనీతి ఒకచోట సత్యంగానూ, మరొకచోట అసత్యంగానూ ప్రవర్తిస్తుంది. ఒకసారి కఠినంగానూ, మరొకసారి మృదువుగానూ భాషిస్తుంది. ఒకప్పుడు హింసిస్తుంది. మరొకప్పుడు దయ జూపుతుంది. ఒకచోట పిసినారితనాన్నీ, మరొకచోట దాతృత్వాన్నీ ప్రదర్శిస్తుంది. ఒకచోట సదా వ్యయం చేస్తుంది, మరొకచోట ఎప్పుడూ ఆర్జిస్తూవుంటుంది. ఇలా అది వేశ్యలాగా పలుపోకలు పోతుంది.

ఆజ్ఞా కీర్తిః పాలనం బ్రాహ్మణానాం
దానం భోగో మిత్రసంరక్షణం చ।
యేషా మేతే షడ్గుణా న ప్రవృత్తాః
కోఽర్థ స్తేషాం పార్థివోపాశ్రయేణ॥ 39

రాజా : దుర్జన శిక్షణా, కీర్తి, బ్రాహ్మణ పాలనమూ, పాత్రదానమూ, సుఖానుభవమూ మిత్రరక్షణమూ—అనే ఈ ఆరు గుణాలు ఎవరిలో లేవో అలాంటి భూపతుల నాశ్రయించడంవల్ల ప్రయోజన మేమిటి ?

యద్ధాత్రా నిజఫాలపట్టలిఖితం స్తోకం మహద్వా ధనం
తత్ప్రాప్నోతి మరుస్థలేఽపి నితరాం మేరౌ చ నాతోఽధికమ్ ।
తద్ధీరో భవ విత్తవత్సు కృపణాం వృత్తిం వృథా మాకృథాః
కూపే పశ్య పయోనిధావపి ఘటో గృహ్ణాతి తుల్యం జలమ్ ॥ 40

అది కొంచెంగానీ, గొప్పగానీ, బ్రహ్మ తన నొసట వ్రాసినంత ధనం ఎడారిలో వున్నా లభిస్తుంది. మేరుపర్వతానికి పోయినా అంతకంటే ఎక్కువ దొరకదు. అందువల్ల ధీరుడవై జీవించటం నేర్చుకో; ధనికులవద్ద వ్యర్థంగా దీనత్వం ప్రకటించవద్దు. బావిలో ముంచినా, సముద్రంలో ముంచినా కుండ తనకు పట్టినంత నీటినే గ్రహిస్తుంది. చూడు !

# దుర్జనపద్ధతి

అకరుణత్వ మకారణవిగ్రహః,
పరధనే పరయోషితి చ స్పృహా ।
సుజనబంధుజనే ష్వసహిష్ణుతా
ప్రకృతిసిద్ధ మిదం హి దురాత్మనామ్ ॥ 41

దయ లేకుండా ప్రవర్తించడం, కారణం లేకుండా కలహించడం, పరుల ధనాన్ని పరస్త్రీలను కాంక్షించడం, సజ్జనులన్నా బంధువులన్నా సహించక పోవడం—ఇవి దుర్జనులకు సహజ స్వభావాలు గదా?

దుర్జనః పరిహర్తవ్యో
విద్యయాఽలంకృతోఽపిసన్ ।
మణినా భూషిత స్సర్పః
కి మసౌ న భయంకరః ॥ 42

వాడు చదువుకొన్నవాడైనా సరే దుర్జనుణ్ణి దూరంగానే వుంచాలి. తలపై రత్నం వుండినా పాము భయంకరమైనదే కదా?

జాడ్యం హ్రీమతి గణ్యతే వ్రతరుచౌ దంభః శుచౌ కైతవం
శూరే నిర్ఘృణతా మునౌ విమతితా దైన్యం ప్రియాలాపిని ।
తేజస్విన్యవలిప్తతా ముఖరతా వక్తవ్యశక్తి స్థిరే
తత్కోనాను గుణో భవేత్స గుణినాం యో దుర్జనైర్నాంకితః ॥

బిడియంగలవాణ్ణి మందుడనీ, వ్రతాలు పాటించేవాణ్ణి బడాయివాడనీ, ఆచారవంతుణ్ణి కపటి అనీ, శూరుణ్ణి దయలేనివాడనీ, మునీశ్వరుణ్ణి బుద్ధిహీనుడనీ, ప్రియంగా మాట్లాడేవాణ్ణి దీనుడనీ, తేజోవంతుణ్ణి గర్వి అనీ, ఏ విషయం గూర్చి అయినా పొంకంగా మాటలాడే శక్తిగలవాణ్ణి వదరుబోతనీ దుర్జనులు భావిస్తారు. ఏదో ఒక వంకతో దుష్టులవిందకు గురికాని గుణం ఏ మున్నది?

లోభశ్చేదగుణేన కిం పిశునతా యద్యస్తి కిం పాతకైః
సత్యం చేత్తపసా చ కిం శుచి మనో యద్యస్తి తీర్థేన కిమ్ ।
సౌజన్యం యది కిం బలేన మహిమా యద్యస్తి కిం మండనైః
సద్విద్యా యది కిం ధనై రపయశో యద్యస్తి కిం మృత్యునా ॥

పిసినారితన ముంటే మరొక దుర్గుణం అక్కరలేదు. చాడీకోరుతనం వుంటే వేరే పాపాలతో పనిలేదు. సత్యముంటే తపస్సు చేయవలసిన అవసరంలేదు. నిర్మలమైన మనస్సుంటే తీర్థసేవ లెందుకు? మంచితన ముంటే వేరే పరివార మెందుకు? తనలో గొప్పతన ముంటే మళ్ళీ అలంకారా లెందుకు? మంచి చదువుంటే ధన మెందుకు? అపకీర్తి కలిగితే ఇంక మరణ మెందుకు?

శశీ దివసధూసరో గళితయౌవనా కామినీ
సరో విగతవారిజం ముఖ మనక్షరం స్వాకృతేః ।
ప్రభు ర్ధనపరాయణః సతతదుర్గతి స్సజ్జనో
నృపాంగణగతః ఖలో మనసి సప్త శల్యాని మే ॥ 45

పగటివేళ కాంతిహీనుడైన చంద్రుడూ, యౌవనం కోల్పోయిన కాంతా, తామరపూవులులేని కొలనూ చదువురాని అందగాడూ, ధనంమీద అత్యాశగల ప్రభువూ, నిత్యం పేదరికంతో క్రుంగిపోయే సజ్జనుడూ, రాజువద్దవుండి దురోధ చేసే దుర్జనుడూ—ఈ యేడుగురూ నా మనస్సులో ఏడు శూలాల మాదిరివున్నారు.

న కశ్చిచ్చండ కోపానా
మాత్మీయో నామ భూభుజామ్ ।
హోతార మపి జుహ్వానం
స్పృష్టో దహతి పావకః ॥ 46

ప్రచండమైన కోపంగల రాజులకు తనవాడనే వాడు ఎవడూ లేడు తన్ను తృప్తి పరచడానికై హోమం చేసేవాణ్ణిగూడా ముట్టుకొంటే అగ్ని కాల్చి వేస్తుంది.

మౌనా న్మూకః ప్రవచనపటు ర్వాచకో జల్పకో వా
ధృష్టః పార్శ్వే భవతి చ వసన్ దూరతోఽప్యప్రగల్భః ।
క్షాన్త్యా భీరుర్యది న సహతే ప్రాయశో నాభిజాతః
సేవాధర్మః పరమగహనో యోగినా మప్యగమ్యః ॥

సేవకుడు మౌనంగా వుంటే మూగవాడనీ, బాగా మాట్లాడితే వదరు బోతనీ, ప్రక్కన నిలిస్తే భయ భక్తులు లేనివాడనీ, దూరంగావుంటే చేతగాని వాడనీ, ఓర్పుకానేవా డయితే పిరికివాడనీ, ఓర్పులేనివా డయితే కులహీనుడనీ ప్రభువులు భావిస్తారు. కాబట్టి అర్థం చేసుకోవడానికి వీలుగాని ఈ సేవాధర్మం యోగులకు గూడా గోచరం కాదు.

ఉద్భాసితాఖిలఖలస్య విశృంఖలస్య
ప్రోద్గాఢవిస్మృతనిజాధమకర్మవృత్తేః ।
దైవా దవాప్త విభవస్య గుణద్విషోఽస్య
నీచస్య గోచరగతైః సుఖ మాస్యతే కైః ॥ 48

దుష్టులకు సైతం పెత్తన మిచ్చేవాడూ, విచ్చలవిడిగా చరించేవాడూ, తాను పూర్వం అనుభవించిన దుఃస్థితిని మరచేవాడూ అదృష్టంవల్ల క్రొత్తగా సంపన్నుడైనవాడూ, గుణాలను ద్వేషించేవాడూ అయిన నీచుడి దగ్గర వుండి ఎవరు సుఖపడతారు?

ఆరంభగుర్వీ క్షయిణీ క్రమేణ
లఘ్వీ పురా వృద్ధి ముపైతి పశ్చాత్ ।
దినస్య పూర్వార్ధ పరార్ధభిన్నా
ఛాయేవ మైత్రీ ఖలసజ్జనానామ్ ॥ 49

దుర్జనులతోడి స్నేహం ప్రాతఃకాలపు నీడలాగా మొదట పెద్దదిగా వుండి క్రమంగా క్షీణిస్తుంది. సజ్జనులతోడి సహవాసం సాయంకాలపు నీడలాగా మొదట చిన్నదిగా వున్నా తర్వాత క్రమంగా వృద్ధి పొందుతుంది.

మృగమీనసజ్జనానాం
తృణజలసంతోషవిహితవృత్తీనామ్ ।
లుబ్ధకధీవరపిశునా
నిష్కారణ మేవ వైరిణో జగతి ॥ 50

గడ్డిమేసి జీవించే మృగాలకు బోయవాళ్ళూ, నీళ్ళలో జీవించే చేపలకు జాలర్లూ, దొరికిన దానితో తృప్తిపడి కాలం గడిపే సజ్జనులకు కొండెగాండ్లూ లోకంలో నిష్కారణంగానే శత్రువులై వున్నారు.

# సుజన పద్ధతి

వాంఛా సజ్జనసంగతౌ పరగుణే ప్రీతి ర్గురౌ నమ్రతా
విద్యాయాం వ్యసనం స్వయోషితి రతి ర్లోకాపవాదా ద్భయమ్ ।
భక్తి శ్శూలిని శక్తి రాత్మదమనే సంసర్గముక్తిః ఖలై
రేతే యేషు వసంతి నిర్మలగుణా స్తేభ్యో నమస్కుర్మహే ॥ 51

సజ్జనులతో సాంగత్యం చేయాలనే కోరికా, ఇతరుల గుణాలపై ప్రీతీ, గురువుపట్ల వినయమూ, చదువుపై ఆసక్తి, తనకాంతయందే రతీ, లోకనింద పట్ల భయమూ, శివునిమీద భక్తి, మనస్సును నిగ్రహించుకొనే శక్తి, దుర్జనులతో సంబంధం లేకుండా వుండడమూ—ఇలాంటి నిర్మల గుణాలు కలవారికి నమస్కరిస్తున్నాము.

ACC NO. 9006
891.21
BHA
1200

విపది ధైర్య మథాభ్యుదయే క్షమా
సదసి వాక్పటుతా యుధి విక్రమః ।
యశసి చాభిరతి ర్వ్యసనం శ్రుతౌ
ప్రకృతిసిద్ధ మిదం హి మహాత్మనామ్ ॥ 52

ఆపద కల్గినప్పుడు ధైర్యమూ, ఐశ్వర్యం వచ్చినప్పుడు ఓర్పూ, సభలో వాక్నైపుణ్యమూ, యుద్ధంలో పరాక్రమమూ, కీర్తిపై కోరికా, వేదాభ్యాసంపై ఆసక్తి—ఇవి మహాత్ములకు సహజగుణాలు.

కరే శ్లాఘ్యస్త్యాగః శిరసి గురుపాదప్రణయితా
ముఖే సత్యా వాణీ విజయి భుజయో ర్వీర్యమతులమ్ ।
హృది స్వచ్ఛా వృత్తిః శ్రుత మధిగతం చ శ్రవణయో
ర్వినాఽప్యైశ్వర్యేణ ప్రకృతిమహతాం మండన మిదమ్ ॥ 53

ఐశ్వర్యం లేకపోవడం వల్ల మహాత్ములు సువర్ణాభరణాలు ధరించక పోవచ్చు. ఐనా వాళ్ళచేతికి ప్రశస్తమైన త్యాగమూ, శిరస్సుకు గురుపాద నమస్కారమూ, ముఖానికి సత్యవచనమూ, భుజాలకు సాటిలేని జయశీలమైన

పరాక్రమమూ, హృదయానికి నిష్కల్మషమైన ప్రవర్తనా, చెవులకు శాస్త్ర శ్రవణమూ—ఇవే అలంకారాలు.

ప్రాణాఘాతా న్నివృత్తిః పరధనహరణే సంయమః సత్యవాక్యం
కాలే శక్త్యా ప్రదానం యువతిజనకథామూకభావః పరేషామ్ ।
తృష్ణాస్రోతోవిభంగో గురుషు చ వినయః సర్వభూతానుకంపా
సామాన్యం సర్వశాస్త్రే ష్వనుపహతవిధిః శ్రేయసా మేష పన్థాః ॥

జీవహింస చేయకుండడమూ, పరధనాన్ని అపహరించాలనే కోరిక లేకుండడమూ, సత్యం చెప్పడమూ, శక్తికొలది దానం చేయడమూ, పర స్త్రీలను గూర్చిన ప్రసంగంలో మౌనం వహించడమూ, అత్యాశను అరికట్ట డమూ, గురువులయెడ వినయమూ, నమస్త ప్రాణులయందును దయ జూప డమూ, శాస్త్రాలలో సమదృష్టి ఇది శ్రేయస్సుకు మార్గం— (ఇది సర్వశాస్త్రా లలో ప్రతిపాదింపబడిన శ్రేయోమార్గం).

సంపత్సు మహతాం చిత్తం
భవే దుత్పలకోమలమ్ ।
ఆపత్సు చ మహాశైల
శిలాసంఘాతకర్కశమ్ ॥ 55

మహాత్ముల మనస్సు సంపదలు కలిగినప్పుడు నల్లగలువలాగా మృదువుగా వుంటుంది. ఆపదలు వచ్చినపుడు పెద్దకొండలోని గండశిలల లాగా కఠినంగా వుంటుంది.

ప్రియా న్యాయ్యా వృత్తి ర్మలిన మసుభంగేఽప్యసుకరం
త్వసన్తో నాభ్యర్థ్యాః సుహృదపి న యాచ్యః కృశధనః ।
విపద్యుచ్చైః స్థైర్యం పద మనువిధేయం చ మహతాం
సతాం కేనోద్దిష్టం విషమ మసిధారావ్రత మిదమ్ ॥ 56

న్యాయమైన వృత్తిని ప్రీతితో అవలంబించడం, ప్రాణాపాయం సంభవించినా అకృత్యానికి పాల్పడకుండా వుండడం, దుర్జనులను అర్థించకుండా వుండడం, ప్రాణమిత్రుడైనా ధనహీనుణ్ణి యాచించకుండా వుండడం, ఆపదలో ధైర్యం వహించడం, మహాత్ముల కనుకూలంగా నడచుకోవడం—ఇలా కత్తి మీది సామువంటి ఈ వ్రతం సజ్జనులకు స్వభావసిద్ధమేగాని ఒకరి ఉపదేశం వల్ల కలిగేది కాదు.

ప్రదానం ప్రచ్ఛన్నం గృహ ముపగతే సంభ్రమవిధిః
ప్రియం కృత్వా మౌనం సదసి కథనం చాప్యుపకృతేః ।
అనుత్సేకో లక్ష్మ్యాం నిరభిభవసారాః పరకథాః
సతాం కేనోద్దిష్టం విషమ మసిధారావ్రత మిదమ్ ॥ 57

రహస్యంగా దానం చేయడం, ఇంటికి వచ్చిన వాళ్ళను ప్రీతితో ఆదరించడం, తాను చేసిన మేలును చెప్పుకోకపోవడం, ఇతరులు తనకు చేసిన మేలును సభలో చెప్పుకోవడం, సంపద వచ్చినా గర్వించకుండడం ఇతరులను నిందించకుండడం—కత్తివాదరపై నడకవంటి ఈ వ్రతం సజ్జనులకు సహజసిద్ధమే కాని ఒకరు బోధించగా అలవడింది కాదు.

సన్తప్తాయసి సంస్థితస్య పయసో నామాపి న శ్రూయతే
ముక్తాకారతయా తదేవ నళినీపత్రస్థితం దృశ్యతే ।
అన్తస్సాగరశుక్తిమధ్యపతితం తన్మౌక్తికం జాయతే
ప్రాయే ణాధమమధ్యమోత్తమజుషా మేవంవిధా వృత్తయః ॥ 58

బాగా కాలిన యినుముపై పడ్డ జలబిందువు నామరూపాలు లేకుండా నశిస్తుంది. ఆ బిందువే తామరపాకుమీద పడితే ముత్యంలాగా కనపడుతుంది. అదే బిందువు సముద్రంలోని ముత్యపు చిప్పలో పడితే ముత్యంగా మారుతుంది. ఉత్తములనూ, మధ్యములనూ, అధములనూ, ఆశ్రయించేవాళ్ళు గూడా తరచు అలాంటి స్థితినే పొందుతారు.

యః ప్రీణయే త్సుచరితైః పితరం స పుత్రో
యద్భర్తు రేవ హిత మిచ్ఛతి తత్కళత్రమ్ ।
తన్మిత్ర మాపది సుఖే చ సమక్రియం యత్
ఏత త్త్రయం జగతి పుణ్యకృతో లభన్తే ॥ 59

మంచి నడవడికతో తండ్రిని సంతసింపచేసేవాడే నిజమైన పుత్రుడు. భర్తకు హితము కోరేదే నిజమైన భార్య. ఆపత్కాలంలోనూ, సుఖ సమయంలోనూ సమానంగా ప్రేమ చూపేవాడే నిజమైన మిత్రుడు. ఈ ముగ్గురూ లోకంలో పుణ్యం చేసిన వాళ్ళకే లభిస్తారు.

నమ్ర త్వేనోన్నమన్తః పరగుణకథనైః స్వాన్గుణా న్ఖ్యాపయన్తః
స్వార్థా న్సంపాదయన్తో వితతపృథుతరారంభయత్నాః పరార్థే ।
క్షాన్త్యైవాక్షేపరూక్షాక్షరముఖరముఖా న్దుర్జనా న్దుఃఖయన్తః
సన్త స్సాశ్చర్యచర్యా జగతి బహుమతాః కస్య నాభ్యర్చనీయాః ॥ 60

సజ్జనులు అణకువతోనే ఔన్నత్యం పొందుతారు. ఇతరుల సద్గుణాలను పొగడటం మూలంగానే తమ సద్గుణాలను ప్రకటిస్తారు. అమితంగా పాటుపడి పరుల కార్యాలను సాధించటం ద్వారానే తమ పనులు సాధించుకొంటారు. తమ్ము కఠినంగా నిందించే దుర్జనులపట్ల ఓర్పు జూపటంచేతనే వాళ్ళను దుఃఖపడేటట్లు చేస్తారు. ఇలా ఆశ్చర్యకరమైన ప్రవర్తనగల గౌరవవంతులైన సత్పురుషులను లోకంలో పూజించనివా రెవ్వరు?

# పరోపకార పద్ధతి

భవన్తి నమ్రా స్తరవః ఫలోద్గమైః
నవాంబుభి ర్దూరవిలంబినో ఘనాః ।
అనుద్ధతా స్సత్పురుషా స్సమృద్ధిభిః
స్వభావ ఏ వైష పరోపకారిణామ్ ॥ 61

చెట్లు బాగా ఫలించినప్పుడు క్రిందికి వంగుతాయి. క్రొత్త నీళ్ళతో గూడిన మబ్బులు క్రిందనే వ్రేలాడుతుంటాయి. సంపదలు సమకూడినప్పుడు సజ్జనులు గర్వించరు. ఇది పరోపకారులకు స్వభావ సిద్ధమే.

శ్రోత్రం శ్రుతేనైవ న కుండలేన
దానేన పాణి ర్నతు కంకణేన ।
విభాతి కాయః కరుణాపరాణాం
పరోపకారేణ న చందనేన ॥ 62

దయాపరులైన మహాత్ముల చెవికి శాస్త్ర శ్రవణమే అలంకారం కాని కుండలాలు కావు. వాళ్ళచేతికి దానమే అలంకారం గాని కడియం కాదు. వాళ్ళ శరీరానికి పరోపకారమే అలంకారం గాని గంధం కాదు.

పద్మాకరం దినకరో వికచం కరోతి
చన్ద్రో వికాసయతి కైరవచక్రవాళమ్ ।
నాభ్యర్థితో జలధరోఽపి జలం దదాతి
సన్తః స్వయం పరహితే విహితాభియోగాః ॥ 63

ప్రార్థించకుండానే సూర్యుడు తామర కొలకును వికసింపజేస్తున్నాడు, చంద్రుడూ అలాగే కలువలకు వికాసం చేకూరుస్తున్నాడు. మేఘుడుకూడా ఎవరూ తన్ను అడుగకపోయినా నీటిని ఇస్తున్నాడు. సత్పురుషులు తమంతట తామే ఎప్పుడూ పరులకు మేలు చేయటానికి సిద్ధపడుతుంటారు.

ఏతే సత్పురుషాః పరార్థఘటకాః స్వార్థాన్ పరిత్యజ్య యే
సామాన్యాస్తు పరార్థముద్యమభృతః స్వార్థావిరోధేన యే ।
తేఽమీ మానుషరాక్షసాః పరహితం స్వార్థాయ నిఘ్నన్తి యే
యే తు ఘ్నన్తి నిరర్థకం పరహితం తే కే న జానీమహే ॥ 64

తమ సొంతపనులుగూడా మానుకొని ఇతరుల పనులు చేసేవాళ్ళు సత్పురుషులు. తమ పనులకు భంగం లేకుండా ఇతరుల పనులు చేసేవాళ్ళు మధ్యములు. తమకోసమై ఇతరుల పనులు చెడగొట్టేవాళ్ళు మనుష్యరూపంలో వున్న రాక్షసులు. తమకు ఏ విధమైన లాభమూ లేకపోయినా ఇతరుల పనులను అదే పనిగా చెడగొట్టేవాళ్ళను ఏమనాలో మాకు తెలియడంలేదు.

పాపాన్నివారయతి యోజయతే హితాయ
గుహ్యం నిగూహతి గుణాన్ ప్రకటీకరోతి ।
ఆపద్గతం చ న జహాతి దదాతి కాలే
సన్మిత్రలక్షణ మిదం ప్రవదంతి సంతః ॥ 65

చెడుపనులకు పోకుండా నివారించడం, మంచి పనులకు ప్రోత్సహించడం, దాచవలసినదాన్ని దాచడం, సద్గుణాలను వెల్లడించడం, ఆపత్కాలంలో విడిచిపెట్టకుండడం, సమయానికి కావలసింది ఇవ్వడం — ఇవి మంచి మిత్రుల కుండవలసిన లక్షణా లని పెద్దలు చెబుతారు.

క్షీరేణాత్మగతోదకాయ హి గుణా దత్తాః పురా తేఽఖిలాః
క్షీరోత్తాపమవేక్ష్య తేన పయసా స్వాత్మా కృశానౌ హుతః ।
గన్తుం పావక మున్మన స్తదభవ ద్దృష్ట్వా తు మిత్రాపదం
యుక్తం తేన జలేన శామ్యతి సతాం మైత్రీ పునస్త్వీదృశీ ॥ 66

పాలు తమతో కలిసిన నీటికి ముందు తమ గుణాలన్నింటినీ సంక్రమింపజేశాయి. అలా తనకు సాయపడిన పాలు కాచే సమయంలో తాపానికి గురికావటం చూచి సహించలేక నీరు అగ్నిలో ఆత్మాహుతి చేసికొన్నది. (వేడికి ఆవిరిగా మారించని భావం). మిత్రమైన జలం అలా ఆపదపాలు

కావటం చూచి క్షీరం నిప్పులో ఉరకడానికి సిద్ధమయింది (పొంగిందనుట). ఇంతలో మళ్ళీ జలం తనతో కలిపే సరికి శాంతించింది. సజ్జనుల మైత్రి ఇలాగే వుంటుంది.

ఇతః స్వపితి కేశవః కుల మిత స్తదీయద్విషాం
ఇతశ్చ శరణార్థినాం శిఖరిణాం గణాః శేరతే ।
ఇతోఽపి బడబానలః సహ సమ స్తసంవ ర్తకై
రహో ! వితత మూర్జితం భరసహం చ సింధో ర్వపుః ॥ 67

సముద్రంలో ఒకచోట మహావిష్ణువు నిద్రిస్తున్నాడు. మరొకచోట ఆయన శత్రువులైన రాక్షసులు వుంటున్నారు. ఇంకొకప్రక్క శరణుకోరి వచ్చిన మైనాకాది పర్వతాలు విశ్రమించివున్నాయి. వేరొకప్రక్క ప్రళయంలో వర్షించే పుష్కలావర్తకాలనే మేఘాలతోసహా బడబాగ్ని నివసిస్తున్నది. ఔరా ! సముద్రుని శరీరం ఎంత పెద్దది ! ఎంత బలమైనది ! ఎంత ఓర్పు గలది !

జాతః కూర్మ స్స ఏకః పృథుభువనభరా యార్పితం యేన పృష్ఠం
శ్లాఘ్యం జన్మ ధ్రువస్య భ్రమతి నియమితం యత్ర తేజస్విచక్రమ్ ।
సంజాతవ్యర్థపక్షాః పరహితకరణే నోపరిష్టా న్న చాధో
బ్రహ్మాండోదుంబరాంతర్మశకవ దవరే జంతవో జాతనష్టాః ॥

విశాలమైన భూభారాన్ని తన వీపున మోసే ఆదికూర్మముయొక్క జన్మమూ, జ్యోతిశ్చక్రాన్నంతటినీ తన చుట్టూ త్రిప్పుతున్న ధ్రువుని జన్మమూ ఈ రెండే కొనియాడదగిన జన్మలు. తక్కిన వాళ్ళందరూ ఏ విధమైన పరోపకారమూ చేయలేని నిష్ప్రయోజకులే. అందుచేతనే వాళ్ళు ధ్రువుని లాగా అటు సర్వోన్నత స్థానంలోగానీ, కూర్మంలాగా ఇటు (అంతటికీ ఆధార భూతమైన) క్రింది భాగంలోకానీ వుండలేక బ్రహ్మాండమనే అత్తిపండు లోపల పురుగుల మాదిరి ఊరకపుట్టి గిడుతున్నారు.

తృష్ణాం ఛింది భజ క్షమాం జహి మదం పాపే రతిం మాకృథాః
సత్యం బ్రూహ్యనుయాహి సాధుపదవీం సేవస్వ విద్వజ్జనమ్ ।
మాన్యా న్మానయ విద్విషోఽ ప్యనునయ ప్రఖ్యాపయ ప్రశ్రయం
కీర్తిం పాలయ దుఃఖితే కురు దయా మేత త్సతాం చేష్టితమ్ ॥

ఆశను (వైరాగ్యమనే ఖడ్గంతో) తెగనరుకు: ఓర్పు కలిగి వుండు। మదాన్ని మట్టు పెట్టు। పాపకార్యాలపై ప్రీతి చూపకు। నిజంచెప్పు। సాధు మార్గం అనుసరించు। పండితులను సేవించు। పూజ్యులను పూజించు। పగవాళ్ళను సైతం ఆదరించు। వినయం ప్రదర్శించు। కీర్తిని కాపాడుకో? దుఃఖించే దీనులపట్ల దయజూపు। ఇది సత్పురుషుల నడవడి.

మనసి వచసి కాయే పుణ్యపీయూషపూర్ణాః
త్రిభువన ముపకారశ్రేణిభిః ప్రీణయ న్తః ।
పరగుణపరమాణూ న్పర్వతీకృత్య నిత్యం
నిజహృది వికస న్తః స న్తి స న్తః కియ న్తః ॥ 70

మనోవాక్కాయాలను పుణ్యకర్మాచరణమనే అమృతంతో నింపినవారూ, ముల్లోకాలను ఉపకారపరంపరచే సంతసింపజేసేవారూ, ఇతరుల గుణాలను అవి గోరంతలైనా కొండంతలుగా వర్ణించి తమలో తాము సంతసించేవారూ ఇలాంటి మహాత్ములు లోకంలో చాలా కొద్దిమంది మాత్రమే వుంటారు.

# ధైర్యపద్ధతి

రత్నై ర్మహార్ఘై స్తుతుషు ర్న దేవాః
న భేజిరే భీమవిషేణ భీతిమ్ ।
సుధాం వినా న ప్రయయు ర్విరామం
న నిశ్చితార్థా ద్విరమన్తి ధీరాః ॥ 71

అమృతం కోసమై పాలసముద్రం చిలకడానికి పూనుకొన్న దేవతలు మధ్యలో రత్నాలు దొరికాయని సంతోషించి వూరకుండలేదు. భయంకరమైన కాలకూటవిషం పుట్టుకొస్తే, భయపడి పరుగెత్తలేదు. అమృతం లభించేవరకు తమ ప్రయత్నం విరమించలేదు. ధీరులు అనుకొన్న పని పూర్తి అయ్యేదాకా విశ్రమించరు.

ప్రారభ్యతే న ఖలు విఘ్నభయేన నీచైః
ప్రారభ్య విఘ్ననిహతా విరమన్తి మధ్యాః ।
విఘ్నైః ర్ముహుర్ముహు రపి ప్రతిహన్యమానాః
ప్రారబ్ధ ముత్తమగుణా న పరిత్యజన్తి ॥ 72

నీచులు విఘ్నాలు వస్తాయన్న భయంతో పనికిపూనుకోరు. మధ్యములు పని ప్రారంభించి విఘ్నా లెదురైతే వదిలేస్తారు. ధీరులు ఎన్ని ఆటంకాలు కలిగినా పూనుకొన్నపని తుదముట్ట నెరవేరేవరకూ వదలనే వదలరు.

క్వచి ద్భూపృథ్వీశయ్యః క్వచిదపి చ పర్యంకశయనః
క్వచి చ్ఛాకాహారః క్వచిదపి చ శాల్యోదనరుచిః ।
క్వచి త్కంథాధారీ క్వచిదపి చ దివ్యాంబరధరో
మనస్వీ కార్యార్థీ న గణయతి దుఃఖం న చ సుఖమ్ ॥ 73

కార్యసాధకుడైన ధీరుడు ఒకచోట కటిక నేలపై పడుకొంటాడు. మరొకచోట పూలపాన్పుమీద విశ్రమిస్తాడు. ఒకచోట నీరసమైన కూరగాయలు భుజిస్తాడు. మరొకచోట మేలైన వరి అన్నం ఆరగిస్తాడు. ఒకచోట బొంత

కప్పుకొంటాడు. మరొకచోట పట్టు పీతాంబరాలు ధరిస్తాడు. సుఖదుఃఖాలను లెక్క పెట్టక అతడు సదా కార్యసాధనలోనే నిమగ్నుడై వుంటాడు.

నిందన్తు నీతినిపుణా యది వా స్తువన్తు
లక్ష్మీః సమావిశతు గచ్ఛతు వా యథేష్టమ్ ।
అద్యైవ వా మరణ మస్తు యుగాంతరే వా
న్యాయ్యాత్పథః ప్రవిచలన్తి పదం న ధీరాః ॥ 74

నీతివేత్తలు నిందించనీ, లేదా మెచ్చనీ; సంపదలు వస్తే రానీ, పోతే పోనీ; చావు ఈ క్షణంలోనే కల్గనీ లేదా మరొక యుగంలో సంభవించనీ; ఏది యేమైనా ధీరులు న్యాయమార్గం నుండి ఒక అడుగైనా తొలగరు.

కాన్తాకటాక్షవిశిఖా న ఖనన్తి యస్య
చిత్తం న నిర్దహతి కోపకృశానుతాపః ।
కర్షన్తి భూరివిషయాశ్చ న లోభపాశైః
లోకత్రయం జయతి కృత్స్న మిదం స ధీరః ॥ 75

కాంతల కడగంటి చూపులనే బాణాలు ఎవడి చిత్తాన్ని భేదించవో, కోపమనే నిప్పు ఎవడి హృదయాన్ని దహించదో, విషయసుఖాలు ఎవడి మనస్సును ఆశాపాశాలతో బంధించి లాగవో, అలాంటి ధీరుడే మూడు లోకాలనూ అనాయాసంగా జయిస్తాడు.

కదర్థితస్యాపి హి ధైర్యవృత్తే
ర్న శక్యతే ధైర్యగుణం ప్రమార్ష్టుమ్ ।
అధోముఖస్యాపి కృతస్య వహ్నే
ర్నాధః శిఖా యాతి కదాచిదేవ ॥ 76

ధైర్యవంతుడికి ఎలాంటికష్టం సంభవించినా అతడి ధైర్యం తొలగించడానికి ఎవరివల్లా కాదు. అగ్నిని తల్లక్రిందులుగా పెట్టినా దాని జ్వాల ఎప్పుడూ పైకే ప్రసరిస్తుందిగాని క్రిందికి ప్రసరించదు.

వరం తుఙ్గాచ్ఛృఙ్గా ద్గురుశిఖరిణః క్వాపి విషమే
పతిత్వాఽయం కాయః కఠినదృషద న్తే విదలితః ।
వరం న్యస్తో హ స్తః ఫణిపతిముఖే తీక్ష్ణదశనే
వరం వహ్నౌ పాత స్తదపి న కృతః శీలవిలయః ॥ 77

ఎత్తైన పర్వతశిఖరం నుండి దూకి కఱకైన కఠిన శిలపైబడి శరీరాన్ని ధ్వంసం చేసికోవడం, విషంగ్రక్కే కోరలతో భీకరమైన ఆదిశేషుని నోట చేయి పెట్టడం అగ్నిలో పడడంవంటి ఘోరమైన పనులైనా మేలేగాని శీలాన్ని పోగొట్టుకోవడం మాత్రం మంచిదికాదు.

వహ్ని స్తస్య జలాయతే జలనిధిః కుల్యాయతే తత్క్షణా
న్మేరుః స్వల్పశిలాయతే మృగపతిః సద్యః కురంగాయతే ।
వ్యాళో మాల్యగుణాయతే విషరసః పీయూష వర్షాయతే
యస్యాఙ్గేఽఖిలలోకవల్లభతమం శీలం సమున్మీలతి ॥ 78

ప్రజ లందరూ ఇష్టపడే చక్కని శీలం కలవాడికి నిప్పు నీళ్ళు లాగా, సముద్రం పిల్లకాలువలాగా, మేరుపర్వతం చిన్నరాయిలాగా, సింహం జింక లాగా, పాము పూలమాలలాగా, విషం అమృతంలాగా అవుతాయి. (దుఃఖ హేతువులైన పదార్థాలు గూడా శీలవంతుడికి సుఖహేతువు లవుతాయని తాత్పర్యం).

ఛిన్నోఽపి రోహతి తరుః
క్షీణోఽ ప్యుపచీయతే పునశ్చన్ద్రః ।
ఇతి విమృశ న్త స్సన్తః
సన్తప్య న్తే న విప్లుతా లోకే ॥ 79

చెట్టు నఱికి వేసినా మళ్ళీ చిగురిస్తుందనీ, చంద్రుడు క్షీణించినా మళ్ళీ వృద్ధి పొందుతాడనీ గమనించిన సజ్జనులు తమకు కష్టం కలిగినా బాధపడరు.

ఐశ్వర్యస్య విభూషణం సుజనతా శౌర్యస్య వాక్సంయమః
జ్ఞాన స్యోపశమః శ్రుతస్య వినయో విత్తస్య పాత్రే వ్యయః ।
అక్రోధ స్తపసః క్షమా ప్రభవితు ర్ధర్మస్య నిర్వ్యాజతా
సర్వేషా మపి సర్వకారణ మిదం శీలం పరం భూషణమ్ ॥ 80

ఐశ్వర్యానికి సౌజన్యమే అలంకారం. అలాగే శౌర్యానికి మితభాషిత్వమూ, జ్ఞానానికి శాంతీ, శాస్త్రజ్ఞతకు వినయమూ, ధనానికి పాత్రదానమూ, తపస్సుకు క్రోధం లేకుండా వుండడమూ, ప్రభువుకు సహనమూ, ధర్మానికి వ్యాజం లేకుండడమూ అలంకారాలు. సర్వజనులకూ పైచెప్పినవాటి కన్నిటికీ మూలమైన ఉత్తమాలంకారం శీలమే.

నేతా యస్య బృహస్పతిః ప్రహరణం వజ్రం సురా స్సైనికాః
స్వర్గో దుర్గ మనుగ్రహః ఖలు హరే రైరావణో వారణః।
ఇత్యాశ్చర్య బలాన్వితోఽపి బలభి ద్భగ్నః పరై స్సంగరే
తద్వ్యక్తం నను దైవమేవ శరణం ధిగ్ధిగ్ వృథా పౌరుషమ్ ॥

తనకు గురువు బృహస్పతి; ఆయుధం వజ్రం (పర్వతాల రెక్కలు నరికిన వజ్రాయుధం); సైనికులు దేవతలు; దుర్గం స్వర్గం; అనుగ్రహం చూపేవాడు విష్ణువు; ఏనుగు ఐరావతం.—ఇలా ఆశ్చర్యకరమైన బలసంపద గలవాడైనా ఇంద్రుడు యుద్ధంలో రాక్షసులచేతిలో ఓడిపోయాడు. అందువల్ల ఎవరికైనా దైవమే శరణం కాని కేవల పౌరుషం ఎందుకూ కొరగాదని స్పష్టమవుతున్నది.

భగ్నాశస్య కరండపిండితతనో ర్మ్లానేంద్రియస్య క్షుధా
కృత్వాఽఽఖు ర్వివరంస్వయం నిపతితో నక్తం ముఖే భోగినః।
తృప్త స్తత్పిశితేన సత్వర మసౌ తేనైవ యాతః పథా
స్వస్థాస్తిష్ఠత దైవమేవ హి పరం వృద్ధౌ క్షయే కారణమ్ ॥ 82

ఒక ఎలుక (పాములవాని యింట) రాత్రివేళ ఆహారం కోసం అన్వేషిస్తూ ఒక పెట్టెకు కన్నంవేసి అందులో దూరింది. అంతకుముందే ఆ పెట్టెలో బంధింపబడివున్న పాము ఇక వెలుపలికి వెళ్లే ఆశ లేదనుకొని అక్కడే చుట్ట చుట్టుకొని ఇంద్రియ పాటవం కోల్పోయి ఆకలితో అలమటిస్తూ వుంది. ఎలుక తనంతట తానే పోయి ఆ పామునోట పడింది. పాము దాన్ని మ్రింగి ఆకలి తీర్చుకొని ఆ కన్నం గుండానే చరచరా వెలుపలికి వెళ్ళింది. వృద్ధి వినాశాలకు దైవమే కారణం. కాబట్టి మీరు దైవంమీద భారం వేసి నెమ్మదిగా వుండండి।

యథా కందుకపాతేనోత్పతత్యార్యః పతన్నపి ।
తథా త్వనార్యః పతతి మృత్పిండపతనం యథా ॥ 83

క్రింద పడినా బంతి మళ్ళీ పైకెగిరినట్లు సజ్జనుడు హీనస్థితి పొందినా మళ్ళీ ఉన్నతస్థితి నందుకొంటాడు. మట్టిముద్ద నేలగరచుకొన్నట్లు దుర్జనుడు హీనస్థితికి దిగజారాడంటే మళ్ళీ పైకి రాలేడు.

ఖర్వాటో దివసేశ్వరస్య కిరణైః సన్తాపితే మస్తకే
వాంఛన్ దేశ మనాతపం విధివశా త్తాలస్య మూలం గతః ।
తత్రాప్యస్య మహాఫలేన పతతా భగ్నం సశబ్దం శిరః
ప్రాయో గచ్ఛతి యత్ర దైవహతక స్తత్రైవ యా న్త్యాపదః ॥ 84

బట్టతలవా డొకడు మధ్యాహ్నవేళ ఎండకు తల మాడుతూవుంటే ఓర్చుకోలేక నీడ వెదుక్కుంటూ పరుగెత్తివెళ్ళి ఒక తాటిచెట్టు క్రిందికి చేరాడు. వెంటనే ఆ చెట్టుపైనుండి ఒక పెద్ద తాటిపండు మీదపడి అతని తల టప్పుమని పగిలిపోయింది. దైవబలంలేని వాడెక్కడకు వెళ్ళినా ఆపదలుగూడా తలుచు అక్కడికే పోతాయి.

గజ భుజంగ విహంగమ బంధనం
శశి దివాకరయో ర్గ్రహపీడనమ్ ।
మతిమతాం చ విలోక్య దరిద్రతాం
విధి రహో బలవా నితి మే మతిః ॥ 85

ఏనుగులూ, పాములూ, పక్షులూ బంధింపబడడం, సూర్య చంద్రులు గ్రహపీడకు గురికావడం, బుద్ధిమంతులు దరిద్రులుగా వుండడం—ఇవి చూస్తూ వుంటే విధి ఎంతో బలీయమైనదని నా కనిపిస్తున్నది.

సృజతి తావ దశేషగుణాకరం
పురుషరత్న మలంకరణం భువః ।
తదపి తత్క్షణభంగి కరోతి చేత్
అహహ ! కష్ట మపండితతా విధేః ॥ 86

సమస్త సద్గుణ సంపన్నుడూ భూమండలానికి భూషణప్రాయుడూ అయిన పురుషశ్రేష్ఠుణ్ణి సృష్టించిన దైవం వెంటనే వాణ్ణి నశింపజేస్తే, అయ్యయ్యో! ఆ దైవము తెలివి తక్కువతనం ఎంత దుఃఖకరమో కదా!

అయ మమృతనిధానం నాయకోఽప్యోషధీనాం
శతభిష గనుయాతః శంభుమూర్ధ్నోఽవతంసః ॥
విరహయతి న చైనం రాజయక్ష్మా శశాంకం
హతవిధిపరిపాకః కేన వా లంఘనీయః ॥ 87

ఈ చంద్రుడు అమృతానికి పెన్నిధి, ఓషధులకు రాజు, నూరు మంది వైద్యులు అతని వెంటనే వుంటారు. ('శతభిషగనుయాతః' అంటే శతభిషక్కు అనే నక్షత్రంతో కూడినవాడు అని వాస్తవికార్థం). పైగా ఇతడు శివుని శిరస్సుకు అలంకారమై వున్నాడు. ఇలాంటి చంద్రుణ్ణిగూడా క్షయ రోగం వదలిపెట్టలేదు. ఇక పాడుదైవము నియోగాన్ని ఎవడు దాటగలడు?

ప్రియసఖ విపద్దండాఘాతప్రపాతపరంపరా
పరిచయబలే చింతాచక్రే నిధాయ విధిః ఖలః।
మృద మివ బలాత్పిండీకృత్య ప్రగల్భకులాలవత్
భ్రమయతి మనో నో జానీమః కి మత్ర విధాస్యతి ॥ 88

ప్రియమిత్రమా! నేర్పుకాడైన కుమ్మరివంటి పాపిష్ఠి దైవం నా మనస్సును మట్టిలాగా ముద్దజేసి ఆపదలనే కఱ్ఱలతో కొట్టూ చింత అనే చక్రంలో వేసి త్రిప్పుతున్నాడు. చివరికి ఏం చేస్తాడో నాకు తెలియడం లేదు.

విరమ విరమాయాసా దస్మా ద్దురధ్యవసాయతో
విపది మహతాం ధైర్యధ్వంసం యదీక్షితు మీహసే।
అయి జడవిధే! కల్పాపాయేఽ ప్యపేతనిజక్రమాః
కులశిఖరిణః క్షుద్రా నైతే న వా జలరాశయః ॥ 89

తెలివిలేని ఓ దైవమా! మహాత్ములకు ఆపదలు కల్గించి వాళ్ళ ధైర్యాన్ని ధ్వంసం చేయాలని చూస్తున్నావు. ఆయాసకరమైన ఈ దురాగ్రహం వదలుకో! ఈ మహవీయులు కల్పాంత కాలంలోనైనాసరే తమ మర్యాదను కోల్పోయే నీచమైన కులపర్వతాలు, సముద్రాలవంటివారు కారు సుమా! (యుగాంతంలో సప్తసముద్రాలు, కులపర్వతాలు మేరలు తప్పడంకద్దు. మహాత్ములు మాత్రం ఎట్టి పరిస్థితులలోనూ మర్యాద నతిక్రమించరని భావం.)

దైవేన ప్రభుణా స్వయం జగతి యు ద్యస్య ప్రమాణీకృతం
తత్తస్యోపనమే న్మనాగపి మహా న్నైవాశ్రయః కారణమ్ ।
సర్వాశాపరిపూరకే జలధరే వర్షత్యపి ప్రత్యహం
సూక్ష్మా ఏవ పతంతి చాతకముఖే ద్విత్రాః పయోబిందవః ॥ 90

దైవం ఎవడి కేది సిద్ధించాలని నిర్ణయిస్తుందో అది వాడికి ఎలాగైనా రానే వస్తుంది. ఇందుకు పెద్దల ఆశ్రయం ఏమాత్రం కారణం కాదు. నలు దిక్కులా వ్యాపించి (అందరి కోరికలు తీరుస్తూ) మేఘం ప్రతి దినమూ వర్షి స్తున్నా చాతక పక్షినోట చిన్న జలబిందువులు రెండో, మూడో పడతాయిగాని అంతకంటె ఎక్కువ పడవు.

# కర్మపద్ధతి

నమస్యామో దేవా న్నను హతవిధే స్తేఽపి వశగాః
విధిర్వంద్యః సోఽపి ప్రతినియతకర్మైకఫలదః ।
ఫలం కర్మాయత్తం కిమమరగణైః కించ విధినా
నమ స్తత్కర్మభ్యో విధిరపి న యేభ్యః ప్రభవతి ॥ ౯౧

దేవతలకు నమస్కరిస్తున్నాము. వాళ్ళుగూడా పాపిష్ఠి విధికి లోబడి వుండేవారే కాబట్టి విధికే నమస్కరించాలి. ఆ విధిగూడా కర్మననుసరించే ఫలం ఇస్తున్నది. ఫలం కర్మ కధీనం. అంచేత ఆ దేవతలలోనూ, ఈ విధిలోనూ మాకేమి పని? విధికూడా దేన్ని అతిక్రమించలేదో, ఆ కర్మకే నమస్కారం.

బ్రహ్మా యేన కులాలవ న్నియమితో బ్రహ్మాండభాండోదరే
విష్ణుర్యేన దశావతారగహనే క్షిప్తో మహా సఙ్కటే ।
రుద్రో యేన కపాలపాణిపుటకే భిక్షాటనం సేవతే
సూర్యో భ్రామ్యతి నిత్యమేవ గగనే తస్మై నమః కర్మణే ॥ ౯౨

ఏ కర్మ బ్రహ్మను బ్రహ్మాండమనే భాండంలో కుమ్మరివాణ్ణిలా నియమించిందో, ఏది విష్ణువును పది అవతారాలనే దుర్గమమైన అడవిలో పడవేసిందో, ఏది రుద్రుణ్ణి పుఱ్ఱె చేతపట్టుకొనేటట్లు చేసి భిక్షాటనానికి పంపిందో, ఏది సూర్యుణ్ణి రోజూ ఆకసంలో త్రిప్పుతున్నదో ఆ కర్మకు నమస్కారం.

యా సాధూంశ్చ ఖలాన్కరోతి విదుషో మూర్ఖాన్ హితాన్ ద్వేషిణః
ప్రత్యక్షం కురుతే పరోక్షమమృతం హాలాహలం తత్క్షణాత్ ।
తామారాధయ సత్క్రియాం భగవతీం భోక్తుం ఫలం వాంఛితం
హేసాధో ! వ్యసనై ర్గుణేషు విపులే ష్వాస్థాం వృథా మాకృథాః ॥ ౯౩

ఓ సాధూ! నీవు కోరిన ఫలం అనుభవించా లనుకొంటున్నావా? అయితే ఏది దుష్టులను శిష్టులుగానూ, మూర్ఖులను పండితులుగానూ, శత్రువులను మిత్రులుగానూ, అగోచరమైనదాన్ని గోచరించేదిగానూ, విషాన్ని అమృతంగానూ–క్షణంలో మారుస్తుందో అట్టి శ్రేష్ఠమైన సత్కర్మను ఆచరించు. అంతేగాని గొప్ప గొప్ప గుణాలకోసమై వ్యర్థంగా ఆసక్తిని పెంచుకోవద్దు,

శుభ్రం సద్మ సవిభ్రమా యువతయః శ్వేతాతపత్రోజ్జ్వలా
లక్ష్మీ రిత్యనుభూయతే చిర మనుస్యూతే శుభే కర్మణి।
విచ్ఛిన్నే నితరా మనంగకలహ క్రీడాత్రుట త్తన్తుకం
ముక్తాజాలమివ ప్రయాతి ఝుడితి భ్రశ్యద్దిశోఽదృశ్యతామ్ ॥ 94

పూర్వం చేసుకొన్న పుణ్యకర్మ మిగిలి వున్నంతకాలం మంచి భవనమూ, విలాసవతులైన యువతులూ. ఏకచ్ఛత్రాధిపత్యంగల సంపదా–ఇవన్నీ అనుభవానికి వస్తాయి. ఆ సత్కర్మ కాస్తా నశించిందంటే పైన చెప్పిన మేడలు మొదలైన సంపదలన్నీ రతిక్రీడలో తెగిన ముత్యాల హారంలోని ముత్యాలలాగా నలుప్రక్కలకూ చెదరిపోయి క్షణంలో అదృశ్య మవుతాయి.

గుణవ దగుణవ ద్వా కుర్వతా కార్య మాదౌ
పరిణతి రవధార్యా యత్నతః పండితేన।
అతిరభస కృతానాం కర్మణా మా విపత్తే
ర్భవతి హృదయదాహీ శల్యతుల్యో విపాకః ॥ 95

మంచిదిగానీ, చెడ్డదిగానీ ఒక పని ప్రారంభించేటప్పుడు దాని పర్యవసానం ఎలా వుంటుంది? అని బుద్ధిమంతుడు ముందే సావధానంగా ఆలోచించుకోవాలి. ఆలోచన లేకుండా తొందరపడి చేసిన పనులకు బ్రతికినంతకాలం శల్యంలాగా హృదయాన్ని పీడించే దుష్ఫలం కలుగుతుంది.

స్థాల్యాం వైదూర్యమయ్యాం పచతి తిలఖలం చాందనై రింధనౌఘైః
సౌవర్ణైర్లాంగలాగ్రై ర్విలిఖతి వసుధా మర్కతూలస్య హేతోః।
ఛిత్త్వా కర్పూరఖండాన్ వృతి మిహ కురుతే కోద్రవాణాం సమన్తాత్
ప్రాప్యేమాం కర్మభూమిం న భజతి మనుజో యస్తపో మందభాగ్యః

కర్మభూమి అయిన భరత ఖండంలో పుట్టిగూడా తపస్సు చేయటానికి పూనుకోని మందభాగ్యుడు వైడూర్యంతో చేసిన పాత్రలో గంధపు కట్టెల మంటలతో తెలికపిండి వండేవాడితోనూ, జిల్లేడు దూది పండించాలని బంగారు నాగలితో భూమిని దున్నేవాడితోనూ, కర్పూరపుటరటిచెట్లు నరికి వాటితో ఆరికచేలకు కంచె వేసేవాడితోనూ సమానుడు.

నైవాకృతిః ఫలతి నైవ కులం న శీలం
విద్యాఽపి నైవ న చ యత్నకృతాఽపి సేవా।
భాగ్యాని పూర్వతపసా ఖలు సంచితాని
కాలే ఫలన్తి పురుషస్య యథైవ వృక్షాః॥ 97

పురుషుడికి ఆకారం, కులం, శీలం, చదువు, ప్రయత్నంతో చేసిన సేవ— ఇవేవీ ఫలం చేకూర్చవు. పూర్వం చేసిన తపస్సువల్ల కల్గిన పుణ్యాలే ఋతుకాలంలో వృక్షాలలాగా సమయానికి ఫలిస్తాయి.

మజ్జత్వంభసి యాతు మేరుశిఖరం శత్రూన్ జయత్వాహవే
వాణిజ్యం కృషిసేవనాదిసకలా విద్యాః కలాః శిక్షతామ్।
ఆకాశం విపులం ప్రయాతు ఖగవత్కృత్వా ప్రయత్నం పరం
నాభావ్యం భవతీహ భాగ్యవశతో భావ్యస్య నాశః కుతః॥ 98

నీళ్ళలో మునగనీ; మేరుశిఖరానికి పోనీ; యుద్ధంలో శత్రువులను జయించనీ; వర్తకం, వ్యవసాయం, ఉద్యోగం మొదలైన సమస్త విద్యలనూ కళలనూ, అభ్యసించనీ; మహాప్రయత్నంతో పక్షిలాగా విశాలమైన ఆకసంలో ఎగరనీ; ఏమి చేసినా ఈ లోకంలో మనిషికి జరగకూడనిది జరగనే జరగదు. పూర్వపుణ్యంవల్ల జరగవలసిన మేలు జరిగే తీరుతుంది.

వనే రణే శత్రుజలాగ్ని మధ్యే
మహార్ణవే పర్వతమస్తకే వా ।
సుప్తం ప్రమత్తం విషమస్థితం వా
రక్షన్తి పుణ్యాని పురాకృతాని ॥ 99

అడవిలోగాని, యుద్ధంలోగానీ, శత్రువుల మధ్యగానీ, నీళ్ళలోగానీ, నిప్పులోగానీ, మహాసముద్రంలోగానీ, పర్వతశిఖరంపైగానీ, మనుష్యుడు నిద్రిస్తున్నా, మత్తులోవున్నా, అపాయంలోవున్నాసరే పురాకృత సుకృతాలు తప్పక రక్షిస్తాయి.

భీమం వనం భవతి తస్య పురం ప్రధానం
సర్వో జనః సుజనతా ముపయాతి తస్య ।
కృత్స్నా చ భూర్భవతి సన్నిధి రత్నపూర్ణా
యస్యాస్తి పూర్వసుకృతం విపులం నరస్య ॥ 100

పూర్వం ఎక్కువ పుణ్యం చేసుకొన్నవాడికి భయంకరమైన అరణ్యం ముఖ్యనగరంగానూ, ప్రతి మనిషీ సజ్జనుడుగానూ, భూమండలమంతా రత్ననిధిగానూ, మారిపోతాయి.

నీతిశతకం సమాప్తం.